విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జనవరి 2023

ఆయకట్టు రైతులకు మే 10 వరకు నీరు ఇవ్వండి



విశాలాంధ్ర-వెలుగోడు : ఎన్టీఆర్ జలాశయం కింద గల తెలుగుగంగ చివరి ఆయకట్టు వరకు మే 10 తేదీ వరకు సాగు నీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన గురువారం వెలుగోడు, బండి ఆత్మకూరు రైతులతో కలసి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ గా తెలుగు గంగ కార్యాలయం వరకు వెళ్లి తెలుగు గంగ డి.ఇ రమేష్ బాబుజీ కి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మేహర్బాని మాటలతో మూడేళ్ల రైతులు పంటలు వేసి త్రీవంగా నష్టపోయారని , రైతులు కూడా లైనింగ్ పనుల కోసం రెండేళ్ళ రబీ పంటను త్యాగం చేసారని , 80 శాతం లైనింగ్ పూర్తయి నందున రైతులకు సాగు నీరు ఇవ్వాలని, లేకపోతే రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. సాగు నీరు వృధా కాకూడదని , గతంలో రిజర్వాయర్ లో 8 టి.ఎం.సి.లు ఉన్నా , పక్కా ప్రణాళిక తో 60వేల ఎకరాలకు సాగునీరు అందించామని , నేడు రిజర్వాయర్ లో 12 టి.ఎం.సి లు ఉన్నా , 1500 క్యూసెక్కుల ప్రకారం 15 రోజుల కోసారి నీరు ఇస్తామంటే ఎలా , కొందరు రైతులు నాట్లు తొందరగా , కొందరు లేటుగా నాట్లు వేసుకుంటారని అధికారులకు తెలిపారు. అధికారుల ప్రణాళిక ప్రకారము ముందు రైతులకు నీరు అందితే , చివరి ఆయకట్టు రైతులకు నీరు అందదు. మీరు నంద్యాల జిల్లా రైతులను నట్టేట ముంచి కడపకు నీరు తరలించాలని కుట్ర చేస్తున్నారని బుడ్డా విమర్శించారు. జగన్ నువ్వు ఒక్క కడపకే కాదు , రాష్ట్రానికి ముఖ్యమంత్రి వి, మా రైతుల పొట్ట కొడితే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతులకు సాగునీరు అందించడం చేతకాకపోతే తప్పుకోండి, ప్రతి పైరు కు మేము నీరు పారిస్తాం కృష్ణా నదితో ఏ మాత్రం సంబంధం లేని విశాఖ కు కే.ఆర్.ఎం.బి ని తరలించడం సిగ్గు చేటని , కృష్ణా నది యాజమాన్య బోర్డు ను నంద్యాల లో ఏర్పాటు చెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు , బండి ఆత్మకూరు టీడీపీ నాయకులు బన్నూరు రామలింగారెడ్డి , శేసిరెడ్డి , సురేష్ రెడ్డి , మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు , మాజీ సర్పంచ్ కలాం , హిదాయత్ అలీఖాన్ , రామానాయుడు , నాగ శేఖర్ , ఖలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వెలుగోడు రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఉంటే కేసి కెనాల్ , తెలుగు గంగ కాలువల ఆయకట్టు రైతులకు ఇబ్బందులు వచ్చేవి కాదని గ్రేటర్ రాయలసీమ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసి కెనాల్ కింద నంద్యాల, ఆళ్లగడ్డ అప్పటి కోవెలకుంట్ల తాలూకా ప్రాంతాల్లో 1,35,000 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. జనవరి సమయానికి కేసీ కెనాల్ లో నీరు లేక ఒట్టిపోవడంబాధాకరమన్నారు. మన ప్రాంత సమస్యలు, మన ప్రాంత ప్రయోజనాలు కేంద్ర స్థాయికి తెలియచెప్పాలన్నదే తన ముఖ్య ప్రధాన్యత అని అందుకోసమే పార్లమెంటులో మన వాణి వినిపించడానికి తాను బరిలోకి దిగనున్నానని గంగుల ప్రతాపరెడ్డి స్పష్టం చేశారు.

బస్సు సమరయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని జరిగే బస్సు

సమరయాత్రను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ విద్యార్థి యువజన సంఘాల సమావేశం గురువారం డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవన్ (సీపీఐ) కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మద్దిలేటి, ఏఐటిసి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కన్వీనర్ నారాయణ, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పులి శేఖర్, బోయ బొంతిరాళ్ళ సర్పంచ్ రవి మోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రానత్ వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనకబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య లక్ష్మీదేవి, సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ, ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య లక్ష్మీదేవి, సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్, చంద్రశేఖర్, కిషోర్, చంద్ర, పవన్ నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - పాములపాడు : గురువారం మండల పరిధిలోని కృష్ణానగర్

గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడవ రోజు నందికొట్కూరు ఎమ్మెల్యేకు ఆథర్ నిర్వహించారు. ఇంటికి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అడుగుతుండగా తమ గ్రామంలో మంచినీటి కుళాయిలు కల్పించాలని,రహదారులు డ్రైనేజీలు సరిగా లేవని, అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందజేయాలని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానగర్ గ్రామం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాననీ అర్హులైన ప్రజలకు ఇంటి స్థలాలు సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సిఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చెస్తున్నాడని ఆయన తెలిపారు.తహసీల్దార్ రత్న రాధిక, ఇంచార్జి ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎస్సై అశోక్ అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ అక్తరున్నీ సా, ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య ,వైసిపి మండల నాయకులు ముడియాల రమణారెడ్డి, చౌడయ్య, రామలింగేశ్వర రెడ్డి, రాజన్న, రమణ,ఎంపీటీసీ బషీర్ అహమ్మద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాకై సైకిలు జాత

విశాలాంధ్ర - పాములపాడు : ఇచ్చాపురం నుండి అనంతపురం వరకు ప్రత్యేక

హోదా, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ నెయ్యాల ప్రసాద్ అనే దివ్యాంగుడు చేపట్టిన సైకిలు యాత్ర పాములపాడు కు రావడంతో అతడిని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు,బిఎస్పీ నాయకులు స్వాములు, సీపీఐ మండల నాయకులు ప్రసాద్, ప్రతాప్ అభినందించి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజు, రమణ, నాగన్న పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చిలో ఈనెల 26 నుంచి

30వ తేదీ వరకు జరిగే అండర్-19 జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పట్టణంలోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక అయ్యాడు. రాష్ట్రం తరపున ఆళ్లగడ్డ నుంచి ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఇసుకపల్లి భాష ఎంపిక అయ్యాడని ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి తిరుచ్చిలో పాల్గొనేందుకు కళాశాల చైర్ పర్సన్ హేమలత రెడ్డి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఎమ్మెల్యే శిల్పా నివాసం నందు

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిపొందిన 13 మంది లబ్దిదారులకు 13 లక్షల 5వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. నంద్యాల పట్టణానికి చెందిన షకూర్ కుమార్తె సల్మాకు చెవి వెనుక భాగంలో ఆపరేషన్ చేయడం జరిగిందని, ఇంతటి సహకారం అందించిన సిఎం వై యస్ జగన్ కు, ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని, ఆరోగ్యశ్రీ సేవల కిందికి రాని వైద్యానికి ఈ పథకం అవన్నహస్తంలా నిలుస్తుందన్నారు. ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గానికి 4కోట్ల 7లక్షల 72వేల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మిడుతూరు : మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో

గురువారం గ్రామ సర్పంచ్ తమిదెల ఉషారాణి ,ఎలిబినేజర్ మినిస్ట్రీస్ చర్చి పాథర్ యాకోబు ఆధ్వరంలో పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పేద ముస్లీం మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణి చేస్తూ సంస్థ ద్వారా పలు సేవాకార్యక్రామాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాలమేరకు గ్రామ సర్పంచ్‌టి.ఉషారాణి ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల పేద ముస్లీం మహిళకు కుట్టు మిషన్‌లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు.పాథర్ యాకోబుని గ్రామ పెద్దలు దుశ్శాలువ తో సన్మానించారు.తహశీల్దార్ సిరాజుద్దీన్, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసి రెడ్డి ,వైస్ ఎంపిపి నబీ రసూల్,చిన్న పుల్లారెడ్డి,రాంభూపాల్ రెడ్డి,కరీం పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలి

విశాలాంధ్ర-డోన్ : జగనన్న ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని జరుగుతున్న సిపిఐ పోరుబాటను జయప్రదం చేయాలని గురువారం సిపిఐ నక్కీ రామన్న భవనంలో సిపిఐ పోరు బాట వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ,సిపిఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్ ,పట్టణ కార్యదర్శి బి నారాయణ లు మాట్లాడుతూ జగనన్న ఇండ్ల నిర్మాణానికి లక్ష ఎనభై వేల రూపాయలు బేస్ మట్టం కట్టుకోవడానికి కూడా సరిపోవడంలేదన్నారు. తవాల్ పోస్టర్ విడుదల చేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్ సుగుణమ్మ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓబులాపురం నారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్,సర్పంచ్ జే.రవి మోహన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రతాప్,ఏఐవైఎఫ్ నాయకులు రణత్, వృత్తుదారుల సమైక్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్, మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మి దేవమ్మ,నాగప్ప నాయకులు సుధాకర్, రంగస్వామి ,దివాకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లి: నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో జగనన్న గృహాల, లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవు అని, ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని సీపీఐ నాయకులు బాలకృష్ణ, కాలింగిరి రాముడు డిమాండ్ చేశారు.గురువారం సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతు ఈ నెల 30వ తేదీ వరకు జగనన్న గృహాల లబ్ధిదారులను కలిసి వారితో సంతకాలు అర్జీలను తీసుకొని ఫిబ్రవరి 6వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా చేయడం జరుగుతుందన్నారు. జగనన్న గృహాల లబ్ధిదారులు, సీపీఐ, కార్యకర్తలు కలిసి తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఖాదర్ బాషా ,హోటల్ రాముడు, ఎమ్మార్పీఎస్ పెద్దమున్నయ్య , సుబ్బయ్య వెంకటస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న లక్షా ఎనభై వేల రూపాయలను ఐదు లక్షలకు పెంచాలని కోరుతూ బాధితుల పక్షాన సీపీఐ పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందని సీపీఐ మండలకార్యదర్శి బార్గవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు గురువారం మండల కార్యదర్శి భార్గవ్ యన్న,సహాయ కార్యదర్శి తిరుమలేష్, పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ల ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, స్టీలు, ఇటుక, ఇసుక, కంకర, కిటికీలు, తలుపులు, ధరలు పెరగడంతో పాటుగా కూలీల ధరలు పెరిగాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.సీపీఐ నాయకులు వెంకటేష్,మధు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులుఎల్లకృష్ణ,మధు,ప్రదీప్,విజయ్,భాస్కర్,తరుణ్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్రంలో జగనన్న కాలని లబ్ధిదారులకు ఇంటికి 5 లక్షలకు పెంచాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, మండల కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి ప్రతాప్ లు కోరారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో పోరుబాట పోస్టర్లు రుద్రవరం జగనన్న కాలనీ దగ్గర విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను గౌరవించి పాలకులు ఆ దిశగా అడుగులు వేయాలని రాయలసీమ సాగునీటి సాధన

సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టరేట్ దగ్గర రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ ధర్మదీక్ష రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో కృష్ణానది నీటి నిర్వహణ చేయడానికి, కృష్ణాజలాల వినియోగంపై వివాదాలను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం కృష్ణా నది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలన్న నిబంధన వుందన్నారు.పాలకుల నిర్లక్ష్యంతో రాయలసీమ తరతరాలుగా వివక్షకు గురవుతూ తమకు లభించిన పూర్తి నీటి హక్కులను వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణా నది యాజమాన్య బోర్డును కృష్ణా నది జలాల పంపిణీలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలులో ఏర్పాటయితే రాయలసీమ ప్రాంతానికి సక్రమంగా నీరు లభిస్తుందని భావించామని కానీ ప్రభుత్వం కృష్ణానది యాజమాన్య బోర్డును కృష్ణానదికి ఏ మాత్రం సంబంధం లేని విశాఖలో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం రాయలసీమ సమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి,నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్ర రైతాంగ సమాఖ్య అధ్యక్షులు చలసాని కోటిరెడ్డి, విజయవాడ కార్యదర్శి వేణుగోపాల రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, రైతు సంఘ నాయకులు డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి, డాక్టర్ నాగన్న, అరుణ్, పాణి, మల్లికార్జున, ఆత్మకూరు రవి, సుదర్శన్ రెడ్డి, నందిరైతు సమాఖ్య కార్యదర్శి మధుసూధనరెడ్డి, కొండారెడ్డి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి ప్రజాసంఘాల నాయకులు,వందలాది మంది రైతులు దీక్షలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: నియోజకవర్గం పరిధిలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హౌసింగ్ డిఈ నాగరాజు తెలిపారు.గురువారం మండల పరిషత్ కార్యాల యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల సమన్వయ కమిటీతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మొదటి విడతలో జగనన్న కాలనీలలో 8240 గృహాలు లబ్ధిదారులకు మంజూరయ్యాయన్నారు. 1717 నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం టార్గెట్ నిర్ణయించిందన్నారు. నిర్ణీత సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి ఉగాది పండుగ రోజు లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాలు నిర్వహించేలా ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేసి లబ్ధిదారులను నిర్మాణాలను పూర్తిచేసేలా అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మండలంలో 130 గృహాలు లక్ష్యంగా పూర్తి చేయవలసి ఉందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు ఐదు మంది లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టేలా శ్రమించాలన్నారు.ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఏపీఓ రవిప్రకాష్, ఆర్ఐ తులసికృష్ణలు పాల్గొన్నారు.

క్షయ రోగులకు ఆహారం అందజేత

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటెనే ఆరోగ్యం చేకూరుతుందని డాక్టర్ రాజకుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు దాత సహకారంతో 30 మంది క్షయ రోగులకు నెలకు సరిపడా పోషకాహార పదార్థాలను ఆయన అందజేశారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రతినెల క్షయ రోగులు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు. సరైన పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్య కేంద్రం వారు ఇచ్చిన మందులను తీసుకుంటే క్షయ బారి నుండి బయటపడవచ్చు అని తెలిపారు. వ్యాధి గురించి భయపడవలసిన అవసరం లేదని చికిత్స ద్వారా నయమవుతుందని తెలిపారు. వైఎస్ఆర్సిపి మాజీ జెడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి 30 మందికి ఆరు నెలల వరకు ప్రతినెల రు25వెలు విలువచేసేనెలకుసరిపడె బలవర్ధక పోషకాహార పదార్థాలను అందిస్తున్నారని తెలిపారు.సిహెచ్ఓ పరమేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ సుదర్శన్ రెడ్డి, చెన్నమ్మ, మరియమ్మ సురేష్, గణేష్, రవి, పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వృత్తులకు ఆటంకం కల్గించకండి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో గత కొన్ని తరాలుగా కుల వృత్తే

జీవనాధారంగా జీవిస్తున్న తమకు కొందరు ఇతర కులస్తులు తమ జీవనోపాధి జీవితాలపై దెబ్బ పడేలా దుకాణం పెట్టి ఆటంకం కల్గిస్తున్నారని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శేఖర్,లింగమయ్య,నాగ లింగం,నాగేశ్వరరావు రామక్రిష్ణ,కోరారు.గురువారం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి రెవెన్యూ సిబ్బంది ,ఎంపిడిఓ చంద్రశేఖర్‌లకు వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని తరాలుగా శుభ,అశుభ కార్యాలకు భాజా,భజంత్రీలు వాయిస్తూ,కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు.నేడు కొత్తగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇతర రాష్ట్రం నుంచి కూలీలను తెప్పించి సెలూన్ షాప్‌ను ఏర్పాటు చేసి తమ జీవనోపాధిపై దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమ జీవితాలు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సుబ్బరాయుడు, ఓబులేసు,బాలకృష్ణ, అరుణ్,రామలింగం,సుబ్బరాయుడు,లింగమయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలోని జాతీయ రహదారి కాలనీ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ శుభాన్ అలి గురువారం భూమిపూజ చేశారు. ఈఓ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 13 లక్షల నిధులతో పనులు సైతం ప్రారంభించారు.ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి,శాసనసభ్యులు గంగుల బిజేంద్రా రెడ్డి, సహకారం తో అభివృద్ధి సంక్షేమానికి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజి వైస్ ఎంపీపీ గాజ కృష్ణారెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు భారీ బందోబస్తు

విశాలాంధ్ర - నంద్యాల : గవర్నర్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ

రఘువీర్ రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నెరవాడ గ్రామంలో స్థానిక గిరిజనుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతచర్యలు తీసుకోవాలని సభ ప్రాంగణంలో, చుట్టుప్రక్కల బారికేడ్లు ఏర్పాటు చెయ్యాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మీకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులను నిర్వహించాలని సిబ్బందికి బ్రీఫింగ్ చేశారు. ఈ సందర్భంగా బందోబస్తు విదులకై సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది హాజరవుతారని, ఇద్దరు ఎఎస్పీలు, డీఎస్పీలు 5 మంది, సిఐలు 12,ఎస్ఐలు 23 మందితో పాటు పోలీసులు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారన్నారు. ఈ సమవేశంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, ఏఆర్ డిఎస్ పి సంకురయ్య, నంద్యాల టౌన్ డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి రామాంజినాయక్, దిశా డి.ఎస్.పి మారుతిరావు, బందోబస్తుకు వచ్చిన సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయండి సార్...!

విశాలాంధ్ర-హాలహర్వి : మండల పరిధిలో ఉన్న హాలహర్వి నుండి బాపురం

వరకు పోయే ఏ రోడ్డు వర్షము కారణంగా కోతకు గురై సుమారు మూడు నాలుగు నెలలు గడిచిన అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రయాణికులు అన్నారు. రోడ్డుకు అటువైపు ఇటువైపు ఎరుపు రంగు గుర్తునైనా సూచించలేదు అలాగే ఉండడం వల్ల ప్రమాదానికి గురి అవకాశం ఉంది, ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు కళ్ళు తెరిచి మరమ్మత్తులు చేపట్టాలని అలాగే ప్రయాణికులు ప్రమాదానికి గురికాకుండా చూడాలని ,బాబురం నుండి గుల్దం పోయే దారి మూడు కిలోమీటర్ వరకు చాలా అధ్వాన స్థితిలో ఉన్నది ఎక్కడ చూసినా రోడ్డు గుంతలే కనిపిస్తున్నాయి. కనీసం మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని ప్రమాదాలకు గురికాకుండా చూడాలని అధికారులు వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రయాణికుల విజ్ఞప్తి.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ పుల్లయ్య యాదవ్ సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని తరిగొప్పుల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగస్తుల హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరైన బయోమెట్రిక్ వేసిన సిబ్బంది వివరాలు తెలుసుకొని ,పలు రికార్డులు పరిశీలించారు.వారు మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలతో స్నేహభావంతో మెలిగి వారికి అందుబాటులో ఉండి వారికి కావలసిన సర్వీసులను అందించాలని సిబ్బందికి ఆదేశించడ మైనది. సకాలంలో విధులకు హాజరై బయోమెట్రిక్ వేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ లో రాయకుండా బయటికి వెళ్లడం గాని, విధులకు రాకుండా ఉండడం వంటివి చేస్తే సహించేది లేదని వారన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

యోగి వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రుద్రవరం : మండల కేంద్రంలోని తువ్వపల్లి తిప్పపై ఉన్న మోడల్ పాఠశాలలో గురువారం యోగి వేమన జయంతి ని ఘనంగా నిర్వహించారు.యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందం ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మన తెలుగు సమాజానికి తను రాసిన పద్యాల ద్వారా వెలుగులు నింపారన్నారు. తెలుగు సమాజంలో విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగువాడు ఉండడన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్, వెంకటరమణ, శ్రీనివాసులు, మధు, వసుంధర,రాజ్ ,జోష్ణ,సుదాకర్‌బాబు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అనుమతులు లేని ఎరువుల అమ్మకాలు నిలుపుదల

విశాలాంధ్ర-వెలుగోడు : మండల పరిధిలోని వివిధ ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సునీత గురువారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనుమతులు లేని రూ. 4,63,378/- విలువ గల 23.835 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. అదే విధంగా వెలుగోడు మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో 60 మెట్రిక్ టన్నులు, మరియు ప్రైవేటు ఎరువుల దుకాణాలలో 190 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇంకా అవసరాన్ని బట్టి పై అధికారులతో మాట్లాడి ఆర్బికే లలో అదనపు యూరియా నిలువలు ఉంచుతామని మండల రైతులకు తెలియజేసారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలు

విశాలాంధ్ర-బనగానపల్లి : మండలంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సత్వరమే సేవలు అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో పూర్తిస్థాయిలో యూరియా నిల్వ ఉంచడం జరిగిందని అన్నారు. అలాగే డీలర్లు ఎవరైనా యూరియాను అధికరేట్లకు అమ్మితే రైతులు వెంటనే వ్యవసాయ కార్యాలయం నందు సమాచారం తెలియజేయాలని అన్నారు. అటువంటి డీలర్ల పై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇంకా రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జనవరి 2023

ప్రణాళికా బద్ధంగా చదివి ..ఉద్యోగాన్ని సాధించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలంటే అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా పుస్తక పరిజ్ఞానంతో పాటు మన చుట్టూ నిత్యం జరుగుతున్న వివిధ అంశాల పట్ల కూడా అవగాహనతో

ఉండాలని అప్పుడే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సులభతరం అవుతుందని మూడవ పట్టణ సీఐ తబ్రేజ్ ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పిలుపునిచ్చారు .గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మోడల్ కానిస్టేబుల్ పరీక్షలు భాగంగా బిర్లా కాంపౌండ్ లోని విజేత స్టడీ సర్కిల్ నందు ప్రశ్న పత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ తబ్రేజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు చదవడంతోపాటు ఆరోగ్యంగా మానసికంగా దూరంగా ఉండాలని అప్పుడే పరీక్షల విజేతలుగా నిలుస్తారని ఆయన తెలియజేశారు . సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న కానీ ప్రభుత్వ పోస్టులు భర్తీ చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని కావున ఉపాధి హక్కు కోసం నిరుద్యోగ అభ్యర్థులంతా కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో విజేత స్టడీ సర్కిల్ డైరెక్టర్ గోవిందు ,ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు ,కారుమంచి ,నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య ,బీసన్న ,సీపీఐ నగర నాయకులు మహేష్,శ్రీనివాసరావు ,గిడ్డమ్మ ,ఏఐవైఎఫ్ నగరనాయకులు రామచంద్ర ,ఏఐఎస్ఎఫ్ నగర్ కార్యదర్శి మునిస్వామి తదితరులు ఉన్నారు.

కనిపించే దేవుళ్ళారా కనికరించండి!

- ఆసుపత్రిలో కనిపించని వైద్యులు
- ఖాళీ కుర్చీలను చూస్తూ పడిగాపులు కాసిన రోగులు

విశాలాంధ్ర -హొళగుంద : మానవ సృష్టిలో వైద్యులకు విశిష్టమైన స్థానం ఉంది. శరీరే జర్జరీభూతే వ్యాధి గ్రస్తే కళేబరే ఔషధం జాహ్నవీ తోయం వైద్యో నారాయణ హరి అన్నారు. అంటే శరీరం వ్యాధిగ్రస్తమై బలహీనపడినప్పుడు జలమే ఔషధం. శరీరంలోని రోగాన్ని హరించు వైద్యుడే నారాయణుడు అని దీని సారాంశం. దేవుడు ఉన్నాడో లేడో తెలియదు కానీ మనిషిని బ్రతికించేది డాక్టర్లే. అందుకని మానవ జీవితంలో డాక్టర్లను కనిపించే దేవుళ్లతో పోలుస్తారు. కానీ కొంత మంది ఈ వృత్తిని ఆసరాగా తీసుకుని

నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. వివరాలోకెళితే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. వైద్య చికిత్స కోసం వచ్చిన రోగులు ప్రజలు పడిగాపులు కాశారు. గురువారం వైద్యాధికారులు లేక గంటలకొద్దీ రోగులు ఆరోగ్య కేంద్రంలో పడి కాపులు కాసి అనారోగ్యానికి గురయ్యారు .ఈ సందర్భంగా రోగులు నాగేశ్వరరావు ,శరత్ బాబు ,మల్లయ్య ,ఈరన్న ,సుజాత ,గంగమ్మ ,గాదిలింగ ,సిద్ధ లింగప్పలు మాట్లాడుతూ ఒళ్ళు నొప్పులు ,కాళ్ల నొప్పులు ,జ్వరం ,జలుబు ,చేతికి కాళ్లకు గాయాలయ్యాయని వైద్య చికిత్స కోసం వచ్చామన్నారు. వైద్యాధికారులు అందుబాటులో లేకపోతే ఎవరి వద్ద వైద్య చికిత్స పొందాలని ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎవ్వరు పట్టించుకోనే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. సమయానికి వైద్యాధికారులు అందుబాటులు లేకపోతే ఎలా అని వాపోయారు .బీపీ షుగర్ ఉన్నదని వైద్య చికిత్స కోసం వస్తే వైద్యాధికారి ల్యాబ్ టెక్నీషియన్ లేరని మేము ఎక్కడికి వెళ్లి వైద్య చికిత్స చూపించుకోవాలని రోగులు ప్రశ్నించారు .ఆడ, మగ వైద్యాధికారు ఉండాల్సిన చోట ఏ ఒక్కరు లేకపోవడంతో ప్రజలు రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలు పడి వైద్య చికిత్స కోసం వస్తే ఎవరు తమనుపట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు .వైద్య చికిత్స చేయాలంటూ సిబ్బందిని అడిగితే ఒకరిపై ఒకరు సమస్యను నెట్టుకొని వెళుతున్నారే తప్ప వైద్య చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు .పురుష డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోగులకు వైద్య చికిత్స అందించేవారు దిక్కు లేకపోవడంతో రోగులు ప్రజలు అధికారుల పట్ల బేజారయ్యారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు రోగులు డిమాండ్ చేశారు .రోగుల పట్ల కనికరించాలని కోరుతున్నారు. పిల్లల జనన ధ్రువపత్రంలో పేర్ల మార్పుడి కోసం బళ్ళారి నుండి వచ్చామని అయితే ఆపరేటర్ అందుబాటులో లేక ఫోన్ కూడా ఎత్తటం లేదని ప్రజలు పేర్కొన్నారు .డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సత్యవతిని విచారించగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని అయితే మహిళా డాక్టర్ రాధా హోస్నూరు క్యాంపులో వైద్య చికిత్స అందిస్తున్నారని అందువల్ల అందుబాటులో లేరని అన్నారు. పురుష డాక్టర్ అందుబాటులో ఉండాల్సి ఉండగా విధులకు హాజరు కావడం లేదని దూర ప్రాంతం కావడం వల్ల వైద్యాధికారి రావడానికి జంకుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవడానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సిఫారసు చేస్తానని అన్నారు .

జెమ్ కేర్ నూతన బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - హాస్పిటల్: కర్నూలు నగరంలోని నగర నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలోని స్పెన్సర్ షాపింగ్ మాల్ ఎదురుగా నూతన బ్రాంచ్ ని గురువారం ఉదయం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కామినేని శశిధర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డాక్టర్. సంజీవ్ కుమార్ , ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ,ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్ మరియు కర్నూలు మేయర్ బి.వై.రామయ్య లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కామినేని శశిధర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మెట్రోపాలిటన్ ప్రధాన నగరాల్లో మాత్రమే బ్రాంచీలు ఉన్నాయని , ముఖ్యంగా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా నూతన బ్రాంచ్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. డాక్టర్ అబ్దుల్ ఖాదర్, క్రాంతి కుమార్, శ్రీకాంత్ , నగరంలోని ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయం

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో మండల సహకార్యదర్శి రవి మోహన్ అధ్యక్షతన సిపిఐ సీనియర్ నాయకులు చిన్న రంగన్న జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నది భారత కమ్యూనిస్టు పార్టీని ఆయన అన్నారు. నాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా నేడు ప్రభుత్వ పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నది సిపిఐ పార్టీ అన్నారు. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్య దర్శి కటారి కొండ సర్పంచ్ నక్కిలేని బాబు మాట్లాడుతూ నూతనంగా పులిచెర్ల గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పులిచెర్ల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా పనిచేస్తూ సిపిఐ ముందుకెళుతుందన్నారు. బొంతిరాళ్ల సర్పంచ్ రవి మోహన్ మాట్లాడుతూ రైతులకు, కార్మికులకు కర్షకులకు సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య మద్దయ్య నరసింహుడు వెంకటేష్ ,రంగస్వామి గుంటప్ప, ఏసేపు, వెంకట రాముడు గొల్ల వెంకటేష్ సుంకన్న గోపాల్ నరసింహుడు చిన్నమాదులు అహమ్మద్ పాల్గొన్నారు.

జీ తెలుగు లో 'శుభస్య శీఘ్రం' సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర -కర్నూలు : జీ తెలుగు ఛానల్ లో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అనే కొత్త సీరియల్ ను ప్రారంభిస్తున్నట్లు ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు.ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని ఆపదల నుండి ఎలా కాపాడుకుందనే ఆసక్తికర కథాంశంతో 'శుభస్య శీఘ్రం' రూపొందిందన్నారు. కుటుంబమే ప్రధానంగా భావించే హీరో జీవితంలో కృష్ణ ఎంట్రీతో ఏం జరిగింది? ద్వేషంగా మొదలైన పరిచయంలో ప్రేమ ఎలా చిగురించింది? ఉప్పు, నిప్పులా ఉండేవారిద్దరిని ప్రేమ ఎలా ఒకటి చేసింది? అనేది తెర పై చూడాలన్నారు. ఈ నెల 23 నుంచి ప్రసారం అవుతుందన్నారు. బుల్లితెరపై ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులను మెప్పిస్తున్న సాంద్ర జయచంద్రన్ , భావన, ఉమాదేవి ఈ సీరియల్లో ప్రధానపాత్రల్లో నటిస్తున్నారని, 'శుభస్య శీఘ్రం' ప్రారంభంతో 'దేవతలారా దీవించండి' సాయంత్రం 6 గంటలకు, 'రాధమ్మ కూతురు' సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. 'శుభస్య శీఘ్రం' రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని తెలిపారు.

ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే స్పెషల్

విశాలాంధ్ర-కర్నూలు: స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ దాని సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్‌ను ప్రారంభించింది. 'మునాఫ్ కీ పెరేడ్' అనే థీమ్‌తో, ఆఫర్ వ్యవధిలో విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌లతో సభ్యుల లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈవెంట్ జనవరి 19 - 26, 2023 నుండి ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డీల్‌లతో నిర్వహించబడిరది. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్', మరిన్నింటిని వాక్-ఇన్, ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎస్ తెలిపారు.

రైతన్న డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వెల్దుర్తి : 2023 సంవత్సరం రైతన్న డైరీ సిపిఐ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా రైతన్న డైరీ రైతు లోకం మాసపత్రిక ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జి.మాధవ్ కృష్ణ అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతుల కోసం అణువణులైన శాస్త్రవేత్తలతో సలహాలు సూచనలతో కూడిన రైతు లోకం పుస్తకమును ప్రతి నెల వారి ఇంటికి చేరుస్తూ పంటల ప్రయోజనం రైతు కోసం రైతు బాగోగుల కోసం ఏపీ రైతు సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి డి.రాజు, చిన్నారెడ్డి ,సుంకన్న ,ఎన్ వెంకట్రాముడు, పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకుందాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విశాఖ ఉక్కును కాపాడుకుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. గురువారం సీఆర్ భవన్‌లో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, నగర కార్యదర్శి చంద్రశేకర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, మహేష్, నగర కార్యవర్గ సభ్యులు ఖాజాహుసేన్, నాగరాజు, గిడ్డమ్మ, ఈశ్వర్, సురేష్, అన్వర్‌బాష, బీసన్న, తదితరులు ఉన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గి డ్డయ్య మాట్లాడుతూ జనవరి 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జన మద్దతుగా జనవరి 23, 24 తేదీలలో ఆర్డీఓ కార్యాలయం వద్ద దీక్షలు , 25న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియచేయడం జరుగుతందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడటం కోసం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర రాష్ట్రప్రభుత్వాలమద్దతు లేకపోయినా, సొంత గనులు కేటాయించకపోయిన విశాఖ ఉక్కుఫ్యాక్టరీ లాబాల బాటలో నడుస్తుందన్నారు.

పత్తికొండ: ఈనెల 27న విశాఖపట్నంలో జరిగే కార్మిక మహాగర్జనను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో కార్మిక మహాగర్జన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కును బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ద్వారా లక్షలాదిమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, తెలుగు రాష్ట్రాలలో ఉండే ఏకైక పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే సహించేది లేదన్నారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఈనెల 23,24,25,తేదీలలో వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈనెల 27న విశాఖపట్నంలో లక్షలాదిమంది తో కార్మిక మహాగర్జనను నిర్వహించడం జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు కారన్న, నాయకులు వెంకటరామిరెడ్డి, రామచంద్ర, ఎం.కే.సుంకన్న, ఆటో యూనియన్ నాయకులు రవి, పరుశురాం, విజయ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకునేందుకు సీపీఐ, ఏఐటీయూసీ ఉద్యమ కార్యచరణ సంబంధించిన వాల్ పోస్టర్లను సీపీఐ

కార్యాలయంలో విడుదల చేశారు. గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, విశాఖ ఉక్కు పరిశ్రమ అని ఏఐటీయూసీజిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప అన్నారు. రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలోని అన్ని తరగతులు, విభాగాలు ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నాయన్నారు. 26 జిల్లాల్లో జనవరి 23,24 తేదీలలో అన్ని రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో సామూహిక దీక్షలు కొనసాగించాలని,25న జిల్లా కలెక్టరు ఆఫీసుల ఎదుట నిరసనలో కార్మికులు, ఇతర ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు పాల్గొని ప్రభుత్వాల తెరిపించాలని కోరారు. బాలరాజు,సత్య న్న, మల్లికా ర్జునగౌడ్, యల్లప్ప, విజేంద్ర, సమివుళ్ళ, రామంజి, వీరేశ్, నరసింహులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని రూ. 5లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ పోరు బాటను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. సిపిఐ కర్నూల్ నగర పార్టీ కార్యవర్గ సమావేశం సీపీఐ కార్యాలయం నందు నగర సహాయకార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశాన్ని ఉద్దేశించి బి .గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు పేరుతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.అయితే జగనన్న కాలనీల పేరుతో నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించలేదన్నారు. లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిర్మాణ సామాగ్రి ధరలు అమాంతం పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే స్టీలు.సిమెంట్. ఇటుకలు ఇసుక .కంకర. కిటికీలు.తలుపులు ,ధరలు పెరిగిపోవడంతో కూలీల ధరలు కూడా బాగా పెరిగాయన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న 1 లక్ష 80వేలు ఏ మాత్రం సరిపోవడం లేదని సీపీఐ గా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17 నుండి 30 తారీకు వరకు లబ్ధిదారులతో సంతకాల సేకరణ , 30వ తారీకు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు లబ్ధిదారులతో ఆందోళన చేపట్టాలని, ఫిబ్రవరి 22వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నాలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్ కార్యవర్గ సభ్యులు నాగరాజు ఖాజా హుస్సేన్ అన్వర్ చంద్రశేఖర్ గిడ్డమ్మ ఈశ్వర్ బీసన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన నవరత్నాలలో భాగంగా రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇళ్ల పేరుతో చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80వేలను, ప్రతి లబ్ధిదారుడికి రూ.5లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. హమాలి కార్మికులు బజారి,ఆటో మధు, గుర్రపు బండి భాష,శివుడు, రామచంద్ర,చిన్న బజారి పాల్గొన్నారు.

మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.విజయ భాస్కర్ యాదవ్ ఫిబ్రవరి 22న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వారు సిపిఐ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవ, నాగేష్, హుస్సేనే, నాగప్ప,బాబు ,శని పాల్గొన్నారు.

నందవరం : జగనన్న కాలనిలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని.సీపీఐ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పొంపన్న గౌడ్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి విజేంద్ర అన్నారు. గురువారం నందవరం లో స్థానిక కార్యాలయం ప్రాంగణంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు విజయ్ కుమార్ ,భీమన్న,మునిస్వామి, ఈరన్న,వెంకటేష్, బంగారి,బాబు పాల్గొన్నారు.

మాసపత్రిక, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఆస్పరి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన రైతు లోకం మాస పత్రిక, 2023 రైతు డైరీని సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్, సీఈఓ అశోక్ నాయుడు, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప లు రైతులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు శంకర్, ఏపీ రైతు సంఘం నాయకులు రామాంజినేయులు, రంగస్వామి, చంద్రశేఖర్, మోట, పాల్గొన్నారు

ఘనంగా వేమన జయంతి

విశాలాంధ్ర-వెల్దుర్తి: పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కవితబాయి వేమన జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వేమన పద్యాల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహనాయుడు ఖాదర్బాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూర్ మున్సిపాలిటీ పరిధిలో కరోనా ఫస్ట్ వే రెండవ,మూడవ దశలలో పారిశుధ్య విభాగములో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోయిన మున్సిపల్ కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు.గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప ఆధ్వర్యములో వినతిపత్రం

అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మునిసిపల్ పారిశుధ్య విభాగములో తమ ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన కార్మికులు 8 మంది చనిపోయారని,కుటుంబానికి యజమాని చనిపోవడం వలన వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయారని,కనుక వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఏపీ వై ఆర్‌ఎస్ యాప్ పారిశుధ్య విభాగములో ఎక్కువ శాతం చదువు లేని వారు ఉన్నారని,యాప్‌ను అర్థం చేసుకోలేరని,అందరికి సెల్‌ఫోన్‌లు కూడా లేవని,కావున పారిశుధ్య కార్మికులకు ఈ యాప్‌ను మినాయయింపు ఇవ్వవలసినదిగా కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు ఎం సత్తన్న, యల్లప్ప, ఇ.నాభిషేరు, యోహాను, రాము,శివ, తిక్కయ్య,సల్మాన్,నరసప్ప,సీప్రసాద్, మున్సిపల్ కార్మిక నాయకుడు ఎల్లప్ప పాల్గొన్నారు.

హెూటల్ బేకరీ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు : హెూటల్‌అండ్ బేకరీ వర్కర్స్‌కు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేకర్ అన్నారు. గురువారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయం నందు హెూటల్ బేకరీ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి నగర ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్ యూనియన్ నాయకులు పురుషోత్తం. నారాయణ. టి రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్స్‌అండ్ బేకరీ స్వీట్ షాపుల్లో పనిచేసే కార్మికులకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులకు ఎలాంటి పని భద్రత సౌకర్యం లేకపోవడం పనిచేసే చోట గ్యాస్ ఫైర్ మరియు

వేడి పదార్థాలు వేడి నూనె ప్రమాదం సంభవించినప్పుడు యజమాన్యం వారు నిర్లక్ష్య జావ్యం తగాదన్నారు. వెంటనే కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ అంశాల పైన హెూటల్స్ బేకరీ స్వీట్స్ యజమాన్యాలతో మాట్లాడి వంట చేసే కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా మరియు కార్మిక సంక్షేమ వెల్ఫేర్ మండలి లేబర్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఈ పథకాలన్నీ లేబర్ యాక్ట్ ప్రకారం ఉన్నప్పుడికి హెూటల్స్‌అండ్ బేకరీ యాజమాన్యం వారు నిర్లక్ష్యం చేయడంలో కార్మికులకు అందాల్సిన పథకాలు అందడం లేదన్నారు. తక్షణమే లేబర్ అధికారులు హెూటల్స్‌అండ్ బేకరీ యాజమాన్యంతో మాట్లాడి వంట కార్మికులకు న్యాయం చేసే విధంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో . నరసింహ రంగనాయకులు భాష శ్రీకాంత్ బువ్వమ్మ రాజు రాజేష్ వెంకటేష్ రెడ్డి బిల్లా రంగా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.